క్లుప్తంగా

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం



రక్తదానం చేస్తున్న ఐటీబీపీ జవాను

ఆనందపురం : రక్తదానం చేయడం వల్ల అత్యవసర పరిస్థితిలో మరొకరి ప్రాణం కాపాడవచ్చని పందలపాకలో ఉన్న ఐటీబీపీ బెటాలియన్ కమాండెంట్ ధర్మేంద్ర కుమార్ భటేరియా చెప్పారు. బెటాలియన్ ఆస్పత్రిలో సోమవారం కేజీహెచ్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. 50 మంది జవాన్లు రక్తదానం చేశారు.

మందుబాబులకు రూ.36 వేల జరిమానా

పీఎం పాలెం: మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడిపిన వారికి న్యాయస్థానం రూ.36 వేలు జరిమానా విధించింది. ఇందుకు సంబంధించి పీఎం పాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ వెంకటరావు తెలిపిన వివరాల ప్రకారం ... ఇటీవల స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహించగా మద్యం సేవించి ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న 15 మంది పోలీసులకు చిక్కగా కేసులు నమోదు చేశారు. వారిని న్యాయస్థానంలో హాజరుపరచగా ఒక్కొక్కరికీ రూ. 2 వేల నుంచి రూ. 4 వేలు వరకూ మొత్తంగా రూ.36 వేలు జరిమానా విధించారని ఎస్‌ఐ తెలిపారు.

బంతిపువ్వులతో కొత్తమ్మతల్లికి అలంకరణ



బంతిపువ్వుల దండలతో కొత్తమ్మతల్లి

తగరపువలస: జీవీఎంసీ ఒకటో వార్డు సంతపేట కొత్తమ్మతల్లిని సోమవారం సాయంత్రం బంతిపువ్వుల దండలు, గడ్డి చామంతులతో అలంకరించారు. మంగళవారం ఈ ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనాలు కల్పించనున్నారు. సంతపేట రాయల్ రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో అలంకరణకు ఎం.పోలిరాజు, ఈశ్వరి, విజయ కుసుమ తదితరులు సహకారం అందించారు. భీమిలి మండలం చిప్పాడకు చెందిన సాడి కుమార్, తాళ్లవలసకు చెందిన బోని ఈశ్వరరావు, సంతపేటకు చెందిన దుంప శంకరరావు అమ్మవారిని అలంకరించారు.

శ్రీరామనవమి ఉత్సవాలకు ఏర్పాట్లు



చిట్టివలస జ్యూట్‌మిల్లు రామాలయం


తగరపువలస: ఈ నెల 17న శ్రీరామనవమి వేడుకలు జరిపేందుకు భీమిలి అర్బన్, రూరల్ పరిధిలోని రామాలయాలు ముస్తాబవుతున్నాయి. ప్రతీ రామాలయంలో సీతారాములకు కల్యాణం, అన్నసమారాధన, పల్లకీ ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఉత్సవరాట, చలువ పందిళ్లు వేశారు. ఆలయాలకు రంగులు అద్ది, విద్యుత్‌దీపాలతో అలంకరించడంతో దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి. పలువురు భక్తులు స్వచ్ఛందంగా రాములోరి సేవలో పాలుపంచుకుంటున్నారు.

అవగాహనతో అగ్ని ప్రమాదాల నివారణ

తగరపువలస: జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా చిట్టివలస అగ్నిమాపక సిబ్బంది అంబేడ్కర్ కూడలి వద్ద పాదచారులు, చిట్టివలస పెట్రోల్ బంకు సిబ్బందికి సోమవారం అవగాహన కల్పించారు. అగ్నిమాపక శాఖాధికారి జి.శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో సిబ్బంది అగ్నిమాపక పరికరాలు ప్రదర్శించి పనితీరు వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. బహుళ అంతస్తుల భవనాల్లో అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల్లో సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. అత్యవసర సమయాల్లో ఫోన్ చేయాల్సిన నంబర్లు తెలియజేశారు.

మంచి జరిగితేనే వైఎస్సార్‌సీపీకి ఓటేయండి

- అలా అడిగే ధైర్యం సీఎం జగన్‌కే సొంతం
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



సంగివలసలో దివ్యాంగుడు వెంకటరావుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస: మీ కుటుంబాలకు గత ఐదేళ్లలో మంచి జరిగితేనే వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని ధైర్యంగా అడిగే నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జీవీఎంసీ రెండో వార్డు సంగివలస, సంగివలస కాలనీ, బ్రాహ్మణ వీధి, శివాలయం వీధిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగివలస సచివాలయం పరిధిలో ప్రభుత్వం రూ.23.40 కోట్ల సంక్షేమ పథకాలు పంపిణీ చేసిందన్నారు. ఇవి నిరంతరం కొనసాగడానికి తిరిగి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం వుందన్నారు. రూ.2.70 కోట్లతో సంగివలస గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. విశాఖలో ఎమ్మెల్సీ, మేయర్, వీఎంఆర్‌డీఏ, డీసీసీబీ వైస్ చైర్‌పర్సన్, తదితర పదవులను యాదవులకు సీఎం వైఎస్ జగన్ కేటాయించారన్నారు. రాష్ట్రంలో ఇద్దరు యాదవులకు ఎంపీ అభ్యర్థులుగా అవకాశం ఇచ్చారన్నారు. గత ఐదేళ్లపాటు కనిపించని టీడీపీ నాయకులు ఎన్నికల సందర్భంగా పుట్టలో పాముల్లా బయటకు వస్తున్నారన్నారు. నెల రోజుల తర్వాత వీరంతా మళ్లీ పుట్టల్లోకి జారుకుంటారన్నారు. విశాఖ రాజధాని కావాలన్నా, భీమిలికి పరిశ్రమలు, ఉద్యోగాలు రావాలన్నా ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ సందర్భంగా ముగ్గురు అమ్మవార్ల ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి శిల్లా సరళారాణి, కరుణాకరరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, వార్డు అధ్యక్షులు చిల్ల భాస్కరరెడ్డి, జగువల్లి ప్రసాద్, జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి దబ్బీరు ప్రశాంతి, నమ్మి లక్ష్మణ, కొప్పల రమేష్, చిల్ల బాబయ్యరెడ్డి, పీతల వెంకట అప్పారావు, జీరు సుజాత, అక్కరమాని చినబాబు, చిల్ల సూర్యనారాయణరెడ్డి, మునకాల ఆదినారాయణ రెడ్డి, చిల్ల ప్రమీల, చిల్ల గణేష్‌రెడ్డి, జగన్నాథ ఎల్లాజీ, చేట్ల శ్రీనివాసరెడ్డి, బంగారుబాబు, అక్కరమాని గంగాధర్, వంశీరెడ్డి, శీరపు నరసింహారావు, కొయ్యాన కృష్ణ, చెన్నా అప్పలరాజు, కొండపు సూరిబాబు, వెంపాడ వెంకట రమణ, భాగం సుధాకర్, దెక్కతి శ్రీనివాసరెడ్డి, దల్లి అప్పలరెడ్డి, దుర్రి రామయ్యమ్మ, జీరు పద్మ, కొయ్య వెంకటలక్ష్మి, చేట్ల అప్పలనూరమ్మ తదితరులు పాల్గొన్నారు.



బ్రాహ్మణవీధిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



కొత్తమ్మతల్లి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు



అల్లూరి సీతారామరాజు కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

వైఎస్సార్ సీపీకి అన్ని వర్గాల మద్దతు

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



చంద్రంపాలెంలో ప్రచారంలో మహిళలు

మధురవాడ: గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధే తమకు విజయాన్ని అందిస్తాయని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 7వ వార్డు చంద్రంపాలెంలో సోమవారం సాయంత్రం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడికెళ్లినా ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, తమను అన్ని వర్గాల ప్రజలు చల్లని మనస్సుతో ఆశీర్వదిస్తున్నారన్నారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళలు మరింత సంతృప్తిగా ఉన్నారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అవడం ఖాయమని, విశాఖలోనే ఆయన ప్రమాణస్వీకారం చేస్తారని పేర్కొన్నారు. విశాఖ పరిపాలన రాజధాని అవుతుందని, తద్వారా ఈ ప్రాంతం అభివృద్ధితో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. భీమిలిలో మళ్లీ ఎగిరేది వైఎస్సార్‌సీపీ జెండాయేనని, ఈ సీటును జగన్‌మోహన్ రెడ్డికి కానుకగా ఇస్తామన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ నగరాలు కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు, నాయకులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిల్లా సూరిబాబు, నాగోతి తాతారావు, జగ్గుపిల్లి నరేష్, పీవీజీ అప్పారావు, పోతిన పైడిరాజు, కుడితి రామారావు, అన్నమయ్య, చేకూరి రజని, కె.శ్రీదేవి, పెంద్ర అప్పన్న, ఎస్.నాగభూషణరావు, పిల్లా రమణ, పిల్లా సన్యాసిరావు, పిల్లా అప్పన్న, పి.పోతరాజు, జగ్గుపిల్లి అప్పారావు, పసుపులేటి గోపి, బెల్లాపు పాపారావు, పిల్లా పాపారావు, దానరి భాను, పిల్లా లక్ష్మణపాత్రుడు, దుక్క వరం, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో ఆర్యవైశ్య కుటుంబాల చేరిక



ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన ఆర్యవైశ్యులు

ఆనందపురం : ఆనందపురంలో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 20 ఆర్యవైశ్య కుటుంబాల సభ్యులు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో సోమవారం చేరారు. వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు కోరాడ అప్పలస్వామి నాయుడు, ప్రముఖ వ్యాపారి మేడిశెట్టి రామ్‌జీ ఆధ్వర్యంలో భీమిలిలోని పార్టీ కార్యాలయంలో మామిడి శివ, మామిడి కొండారావు, కొట్యాడ రవికుమార్, కొట్యాడ వెంకటరావు, మామిడి నానాజీ, పాలకుర్తి శ్రీనివాసరావు, శ్రీనాథుబాబు, బత్తుల బంగారం, విజ్జపు కిరణ్ కుమార్ తదితరులు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అవినీతి రహిత పాలన అందించారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆకర్షితులవుతున్నారని చెప్పారు. రానున్న కాలంలో చాలా మంది పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని, దీంతో వైఎస్సార్ సీపీ మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, చందక అప్పలస్వామి, చందక నూరి బాబు, షిణగం చిన రామారావు, చందక శంకర్ పాల్గొన్నారు.

మూకుమ్మడిగా వలంటీర్ల రాజీనామాలు



అమనాం గ్రామ సచివాలయంలో రాజీనామాలు సమర్పిస్తున్న వలంటీర్లు



చేపలుప్పాడ సచివాలయంలో రాజీనామా పత్రాలు అడ్మిన్ పద్మకు అందిస్తున్న వలంటీర్లు

తగరపువలస: భీమిలి మండలం అమనాం పంచాయతీకి చెందిన 17 మంది వలంటీర్లు సోమవారం తమ రాజీనామాలను పంచాయతీ కార్యదర్శి విజయభాస్కర్ ద్వారా ఎంపీడీవో జానకికి పంపించారు. ఇటీవల చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా తాము స్వచ్ఛందంగా రాజీనామాలు చేశామన్నారు. తమను గౌరవించే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే సేవలు కొనసాగిస్తామన్నారు.

కొమ్మాది: సార్వత్రిక ఎన్నికల వేళ జీవీఎంసీ 4వ వార్డు చేపలుప్పాడ సచివాలయ పరిధిలో గల వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. సోమవారం సచివాలయ అడ్మిన్ పద్మకు తమ రాజీనామా పత్రాలను అందజేశారు. గత ఐదేళ్లలో వలంటీర్‌గా ప్రజా సేవ చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని, ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసేందుకే రాజీనామాలు చేసినట్లు తెలిపారు.

గండిగుండం సచివాలయ వలంటీర్లు...

ఆనందపురం : మండలంలోని గండిగుండం సచివాలయ వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. సచివాలయంలో పనిచేస్తున్న 13 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేసి సచివాలయ కార్యదర్శి షేక్‌మౌలాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేయడానికి తాము శాయశక్తులా కృషి చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించుకునేందుకు ప్రచారం చేస్తామని చెప్పారు.



గండిగుండం పంచాయతీ కార్యదర్శికి రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

విద్యార్థినికి ఆర్థిక సాయం



రోషిణికి నగదు అందిస్తున్న నాయకులు

మధురవాడ: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 470కి 459 మార్కులు సాధించిన బక్కన్నపాలెంకి చెందిన సత్యాల దుర్గారావు కుమార్తె రోషిణికి పలువురు ఆర్థిక సాయం చేశారు. సోమవారం ఆమెను అభినందించిన గ్రామ పెద్దలు రూ.5 వేలు, విజయవాడకి చెందిన నగరాలు ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి లింగిపిల్లి రామకృష్ణ రూ.5 వేలు, బక్కన్నపాలెంకి చెందిన పోతిన శివ రూ.5 వేలు అందించారు.

మంగరాజుకు ఎమ్మెల్యే పరామర్శ



అక్కరమాని మంగరాజును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు

తగరపువలస : ఇటీవల చేతికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అక్కరమాని మంగరాజును సోమవారం అతని ఇంటి వద్ద ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కలిసి పరామర్శించారు. ప్రమాదానికి కారణాలు తెలుసుకుని, త్వరగా కోలుకుని పార్టీకి సేవలు అందించాలని కోరారు. ఆయన వెంట కొప్పల రమేష్, కుంచా శివ రామకృష్ణ, అక్కరమాని చినబాబు, కొప్పల కృష్ణ ఉన్నారు.

కూటమి కుట్రలు తిప్పికొడదాం

తగరపువలస: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన రెడ్డిపై, వైఎస్సార్‌సీపీపై టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల కూటమి జరుపుతున్న కుట్రలను తిప్పికొడదామని వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శిష్టకరణాల మహిళా విభాగం అధ్యక్షురాలు దబ్బీరు ప్రశాంతి అన్నారు. ఐదేళ్లపాటు సంక్షేమ పథకాలు అమలు చేసిన సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు గౌరవం పెంచారన్నారు. ఈ ఐదేళ్లు ప్రజాక్షేత్రంలో లేని టీడీపీ నాయకులు మోసపూరితమైన మాటలు, డబ్బుల సంచులు పట్టుకుని ఓటర్లను మభ్యపెట్టేందుకు తిరుగుతున్నారన్నారు. చంద్రబాబు తేనెపూసిన మాటలు నమ్మితే రాష్ట్రం నాశనమవుతుందన్నారు. సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు మహిళలంతా కృషి చేయాలని కోరారు.

ఘనంగా శ్రీరామనవమి పందిరి రాట



మద్ది గ్రామంలోని రామాలయం వద్ద పెళ్లి రాట వేస్తున్న భక్తులు



భీమిలిలో పందిరి రాట వేస్తున్న భక్తులు

భీమునిపట్నం: శ్రీరామ నవమిని పురస్కరించుకుని భీమిలిలోని బోయివీధి రామాలయం వద్ద సోమవారం పందిరి రాట వేశారు. ఈ సందర్భంగా ఇక్కడి గ్రామ పెద్దలు కాసరపు దుర్గారావు, కొక్కిరి కాశీదు, అరసవల్లి పోలిరాజు, చింతల ఎల్లయ్య తదితరుల ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా రాట వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణం ఎంతో వైభవంగా నిర్వహిస్తామని, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని తెలిపారు.

పద్మనాభం: శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా మద్ది గ్రామంలోని రామాలయం వద్ద సోమవారం పెళ్లి రాట ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం నిర్వహించారు. అనంతరం పసుపు, కుంకుమ బొట్లు పెట్టి అందంగా తీర్చిదిద్దిన పెళ్లి రాట వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కంటుబోతు రాంబాబు, సర్పంచ్ బుగత సన్యాసమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు బుగత సత్యనారాయణ, బుగత శ్రీనివాసరావు, కనకల ప్రకాష్ పాల్గొన్నారు.

కళాత్మక బోధనతో ఫలితాలు

భీమునిపట్నం: ప్రతి ఉపాధ్యాయుడు కళాకారుడేనని, వారు పాఠ్యాంశాలను కళాత్మకంగా బోధిస్తే మంచి ఫలితాలు వస్తాయని జిల్లా విద్య శిక్షణ సంస్థ (డైట్) సీనియర్ అధ్యాపకులు ఎల్.సుధాకర్ అన్నారు. సోమవారం ప్రపంచ కళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠాలు బోధించే విషయంలోనే కాకుండా వివిధ కళల పట్ల వారు అవగాహన కలిగి వుంటే విద్యార్థులను ప్రోత్సహించవచ్చన్నారు. ఛాత్రోపాధ్యాయులు కళలు నేర్చుకుని విద్యార్థులకు బోధించాలని సూచించారు. అధ్యాపకురాలు హారిణి మాట్లాడుతూ మనలోని భావాలు, కథలు, సందేశాలను కళల రూపంలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఇటువంటివి ప్రదర్శించడం ద్వారా విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. అధ్యాపకులు త్రినాథరావు, మహాలక్ష్మి, మాధవి, రవి పాల్గొన్నారు.

అందుబాటులో ఉండే ముత్తంశెట్టినే గెలిపించండి



బక్కన్నపాలెం ఎన్టీఆర్ కాలనీలో కరపత్రం అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ ప్రియాంక



వెంకటాపురంలో మహిళలకు కరపత్రాలు అందించి ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పెంట గ్రామంలో మహిళకు కరపత్రం అందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మధురవాడ: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించే ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావునే మరోసారి గెలిపించుకోవాలని కార్పొరేటర్ డాక్టర్ ముత్తంశెట్టి ప్రియాంక అన్నారు. జీవీఎంసీ 6వ వార్డు బక్కన్నపాలెంలో సోమవారం సాయంత్రం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని ప్రచారం చేశారు. నాయకులు డాక్టర్ గాదే రోశిరెడ్డి, బొట్ట అప్పలరాజు, రాయిన సాయికుమార్, పోతిన మూర్తిబాబు, పోతిన ప్రసాద్, సియాద్రి కనకరాజు, లోకేష్, శివ, చిన్న, దుర్గ, రాజేశ్వరి పాల్గొన్నారు.

- జీవీఎంసీ 5వ వార్డు శివశక్తినగర్ రోడ్డులోని ముత్యాలమ్మ పాలెంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ఐ.శ్రావణ్‌కుమార్, జీసీఎస్ కన్వీనర్ పోతిన సురేష్ కుమార్, రైల్వే బోర్డు సభ్యుడు నూకవరపు బాబ్జి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. నాయకులు జీఎస్ రెడ్డి, వంకర అప్పారావు, నూకవరపు గౌతమి, సుధాకర్, ముగడ రమణ, కూన రమణ, బోయి సూర్రెడ్డి, పేడాడ వెంకటరావు, నాగరాజు, మామిడి సరోజిని, శివారెడ్డి, నిమ్మకాయల గణేష్, రుషికేష్, గాయత్రి, బి.దుర్గ, చింతాడ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం: ఫ్యాన్ గుర్తుకి ఓటేసి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును, విశాఖపట్నం ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరుతూ మద్ది గ్రామంలో సోమవారం సాయంత్రం ప్రచారం చేశారు. గత ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ఎంపీపీ కంటుబోతు రాంబాబు వివరించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు బుగత సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

- వెంకటాపురంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు సీర సూరప్పడు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేసి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. నాయకులు జి.అప్పలనాయుడు, ఎన్.అప్పలనాయుడు, కర్రి పూర్ణిమ పాల్గొన్నారు. పెంట గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు గొర్లె బంగారునాయుడు, కరిమిరెడ్డి రవి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



శివశక్తినగర్ ముత్యాలమ్మ కాలనీలో ప్రచారం చేస్తున్న శ్రావణ్‌కుమార్, తదితరులు



మహిళకు కరపత్రం అందిస్తున్న ఎంపీపీ రాంబాబు

యువకుడి ఆత్మహత్య

పీఎం పాలెం: మద్యానికి బానిసైన ఓ వ్యక్తి మారికవలసలో ఆత్మహత్య చేసుకున్నాడు. మారికవలస ఆర్‌జీకే కాలనీలో టి.మోదకొండమ్మ, ఆమె కుమారుడు సాంబశివరావు నివసిస్తున్నారు. సాంబశివరావు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అయితే సాంబశివరావు మితిమీరిన అప్పులు చేసి మద్యానికి బానిసయ్యాడు. అప్పులు తీర్చలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో సోమవారం సాయంత్రం ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మోదకొండమ్మ ఫిర్యాదు మేరకు పీఎం పాలెం పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎన్నికల ప్రచారం నేడు

పద్మనాభం: మండలంలోని మూడు గ్రామాల్లో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ విశాఖపట్నం ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్టు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు చెప్పారు. కృష్ణాపురం, పద్మనాభం, మద్ది గ్రామాల్లో ప్రచారం నిర్వహించనున్నారని... నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.